RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 03 బుధవారం సంపుటి : 29 సంచిక : 204



2లో

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## స్వర్గీయ వైఎస్సార్ కీర్తి ప్రతిష్టలు చిరస్మరణీయం





### - రాజన్న కు ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 2): ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ కీర్తి, ప్రతిష్టలు చిరస్మరణీయం అని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మాజీ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక గడియార స్తంబం సెంటర్ వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ర్యాలీగా బయలుదేరి తూర్పు వీధి జువ్వి చెట్టు సెంటర్ నందు వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం జీవించి,ప్రజల కోసం పోరాడి...ప్రజల హృదయలలో వైయస్సార్ శాశ్వతంగా నిలిచి పోయారన్నారు.రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అందించిన సుపరిపాలన,సేవలను ఆయన వివరించారు. ఆయన ఆశయాల సాధనే మన కర్తవ్యంగా వైసీపీ ప్రతి కార్యకర్తల పని చేయాలన్నారు.సామాన్యుల కోసం పోరాడడమే రాజన్నకు మనం సమర్పించే ఘననివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సలీం, మండల పార్టీ అధ్యక్షులు చెంచిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ శాతరాజు పల్లి అంజమ్మ శ్రీనివాస్, వెన్న హనుమారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ లు గోలమారి శ్రీనివాస్ రెడ్డి, షంషీర్ అలీ బేగ్, బట్టగిరి తిరుపతిరెడ్డి, గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, గుంటక పాపిరెడ్డి, సయ్యద్ మొహిద్దీన్, రోజ్ లిడియా,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా దివంగత నేత

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్2):ప్రజా సంక్షేమ కోసం పాటుపడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పెద్దారవీడు మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి,జడ్పిటిసి ఏరువ చలమారెడ్డిలు అన్నారు. పెద్దారవీడు మండల కేంద్రంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం సందర్భంగా డా. వై ఎస్ రాశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలే దేవుళ్ళుగా భావించి ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించిన మహా వ్యక్తి వైస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతుల పట్ల అన్ని సబ్సిడీ పథకాలను అమలు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి దే అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో రైతుల కోసం ఎన్నో కష్టాలు అనుభవించి ఎన్నో ప్రాజెక్టులను తెచ్చిన ఘనత

2లో

# రైతుల పక్షపాతి జగనన్న : ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 2): రాష్ట్రంలో ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ రైతుల పక్షపాతిగా పేరుగాంచిన ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అని శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఈనెల 6 న రాష్ట్రస్థాయిలో యూరియా కొరతపై ఆయా జిల్లా కేంద్రాలలో జరగనున్న జరపనున్న కార్యక్రమం పై నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు గతంలో రైతాంగం కోసం అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి రైతాంగం ఉన్నతికే కృషిచేసిన ఘనత దివంగత వైఎస్ఆర్ చేపడితే ప్రస్తుతం ఆయన చూపిన అడుగుజాడల్లోనే జగనన్న నడుస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.రైతాంగం కోసం గిట్టుబాటు ధరలు ఏర్పాటు చేయడంతో పాటు వారి ఉన్నతి కై సంక్షేమ పథకాల అమలు మట్టి నమూనా కేంద్రాలు, పంటలకు పెట్టుబడి వంటి కార్యక్రమాలు చేపట్టి దేశ స్థాయిలో చరిత్రలో నిలిచిన గంట వైయస్ కుటుంబానికి మాత్రమే దక్కిందన్నారు.కానీ థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయం దండగన్న విషయాన్ని రాష్ట్ర రైతాంగం ఏనాడు మరచిపోరన్నారు. అడ్డగోలుగా అధికారాన్ని చేపట్టి రైతాంగానికి ఇస్తానన్న ఏ ఒక్క హామీని 15 నెలలు గడిచిన అమలు చేయలేదన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.సూపర్ సిక్స్ పేరిట అధికారాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీ నైనా సక్రమంగా అమలు చేశారా అంటూ ఆయన ప్రశ్నించారు. హామీలపై ప్రశ్నిస్తే అడ్డగోలుగా కేసులు నమోదు చేస్తూ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతును నొక్కేస్తూ ప్రతి నాయకుడి పై క్రిమినల్ కేసులు రెడ్ బుక్కు పేరిట నమోదు చేసి అతి తక్కువ కాలంలో ప్రజల విశ్వసనీయత కోల్పోయిన ఏకైక పార్టీ కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. నిజంగా ఈ ప్రభుత్వానికి రాష్ట్రంపై ఆపేక్ష ఉంటే ఏనాడో రాష్ట్ర ప్రజలకు అవసరమైన విషయాలపై శ్రద్ధ చూపే వాళ్ళని కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వారి తప్పులను ప్రశ్నిస్తే అడ్డగోలుగా ప్రవర్తిస్తూ ప్రజల

2లో

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మొదటి పేజీ తరువాయి ...**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్ 2): పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన సైనికులకు తినిపించారు. కార్యక్రమంలో ఏ ఏం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల జనసేన అధ్యక్షులు ఆకుల రమేష్, వేగినాటి శ్రీను వెంగళ్ రెడ్డి, మహేష్ నాయుడు, మల్లికార్జున, షేక్ ఖలీల్, కిషోర్ పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**మొదటి పేజీ తరువాయి ...**

రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. పేద ప్రజలకు పించన్,ఆరోగ్యశ్రీ, ఫీజు రిఎంబర్స్ మెంట్, ఉచిత కరెంటు వివిధ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయాడన్నారు. తండ్రి ఆశయాలను సాధించాలని  ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి  రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై కార్యకర్తలపై అక్రమంగా కేసులు కట్టి  జైలుకు పంపిస్తున్నారని. దీనిని ప్రజలు పూర్తిస్థాయిలో గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వానికి  ప్రజలు బుద్ధి చెప్తా అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఏరువ చలమారెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బుజ్జి, సర్పంచ్ లు దుగ్గెం చెన్నమ్మ, ఆదినారాయణ యాదవ్, పొందుగుల వెంకట రెడ్డి, బలుసుపాటి నాగరాజు, కంచర్ల సుబ్బయ్య,యూత్ అధ్యక్షుడు దుగ్గెం దినేష్, సోషల్ మీడియా కన్వీనర్ సొంటి నాగార్జున రెడ్డి, సీనియర్ నాయకులు వల్లెల ఈశ్వర్ రెడ్డి, డీలర్ వెంకటేశ్వర్లు రెడ్డి, వెన్న పెద్ద పాలిరెడ్డి, మూల సత్యం రెడ్డి, చలిబింది నారాయణ రెడ్డి,బొట్టు కోటి రెడ్డి, నందిరెడ్డి రఘునాద రెడ్డి, మెట్టు భాస్కర్ రెడ్డి, కాసు వెంకట రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి జగనన్న : ఎమ్మెల్యే తాటిపర్తి

**మొదటి పేజీ తరువాయి ...**

విశ్వసనీయత కోల్పోయి పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని ఉంది అన్నారు. 2014-19 ప్రాంతంలో సుగాలి ప్రీతి అత్యాచారం జరిగితే దానిని అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో 30 వేల మంది బాలికలు గల్లంతయ్యారంటూ అడ్డగోలుగా అసత్యాలు ప్రచారం చేసి ప్రస్తుతం డిప్యూటీ సీఎం వాటిని ఎందుకు పట్టించుకోవడం లేదంటూఆయన అన్నారు. అంటే రాజకీయం కోసం చివరకు మహిళలను చిన్నారులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేసిన ఘనత వీరికే దక్కింది అంటూ ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రైతాంగం గిట్టుబాటు ధరలు లేక పెడతామన్న కూటమి ప్రభుత్వం చేతులు ఎత్తివేసిందని కనీసం భూమికి అవసరమైన యూరియాకు సైతంఅందించలేని ఘనత ఈ కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కింది అన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తుంది ఒకటి మాత్రమే అని కూటమి ప్రభుత్వానికి ఇదే చివరి ఎన్నికలు అన్న రీతిలో నాయకులు సైతం ప్రవర్తిస్తున్నారని ప్రశ్నించే వారిపై దాడులు నిర్వహిస్తూ పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ఫ్యాక్షన్ రాజకీయాలకు తర లేపుతూ రాష్ట్రంలో మరోమారు ఫ్యాక్షన్ కు ఆజ్యం పోసిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కింది అన్నారు.రాష్ట్ర ప్రజల సైతం కూటమి ప్రభుత్వ నియంతృత్వ పోకడలను గమనిస్తున్నారని త్వరలోనే రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల లో వారికి బుద్ధి చెప్పే రోజు త్వరలోనే ఉందన్నారు. రైతాంగ విషయమై యూరియా  కొరత విషయమై ఈనెల 6న జిల్లాలో జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామంటూ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కన్వీనర్లు ఏకుల ముసలారెడ్డి, కందూరి కాశీ విశ్వనాథ్, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, ఒంగోలు మూర్తి రెడ్డి, సర్పంచి రామావత్ అరుణాబాయ్, చెన్నంపల్లి సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ దోమకాలు వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సీఐ సుబ్బారావు



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 2): యూరియా, ఎరువు మందుల అక్రమ నిల్వల నేపధ్యంలో సీఐ పి సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ ఆయా షాపుల్లో రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్న లేక ప్రభుత్వ ధరలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా సిఐ పి. సుబ్బారావు వెంట పట్టణ ఎస్ఐ ఎమ్. సైదు బాబు కూడా ఉన్నారు.

## కొండాయపాలె,మూగచింతలలోపొలం పిలుస్తుంది




అగ్నిన్యూస్,పొదిలి(సెప్టెంబర్2):మండలంలోని కొండాయపాలెం, మూగచింతల గ్రామాలలో  పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఖరీఫ్ 2025లోసాగు చేస్తున్న ప్రతి పంటను ఈపంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలి వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన ఈ పంట నమోదు తప్పనిసరి అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని మండలవ్యవసాయ  అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు.కంది పంట లో కలుపు విషయం లో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు.మారుక మచ్చల పురుగు గురించి తెలియజేశారూ.ఈ పురుగు లార్వా ఆకు పూత, కాయలను గుచ్ఛంగా మార్చి లోపల గూడు చేసి పెరుగుతాయనీ, లార్వా పువ్వు పిందె కాయల్లోనికి వెళ్లి వాటిని డొల్ల చేస్తుంది. కాయలను తొలిచి రంధ్రం వద్ద దీని రొట్టెలు ఉండును.ఈ పురుగు ఎక్కువ కాలం గూడులో ఉండటం లేక కాయ లోపల పెరగడం వల్ల అదుపు చేయడం కష్టం అవుతుందని దీని నివారణకు లింగాకర్షణ బుట్టలు ఎకరానికి 10 చొప్పున పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చడం వల్ల మగ రెక్కల పురుగు ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చుననీ తెలిపారు. పురుగులు తిని పక్షులు వాడటానికి వీలుగా టీ ఆకారపు పగల కర్రలు పెట్టడం వల్ల వీటిపై పక్షులు కూర్చొని పొలంలోని పురుగులను తింటాయనీ పైరు పైరు కళ్ళ దశకు రాకముందే నుండి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.పంట వేసిన 30 రోజుల నుండి ప్రతి 10 రోజులు ఒకసారి ఐదు శాతం వేప గింజల కషాయం లేదా వేప నూనె ఐదు మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ  వ్యవసాయ సహాయకులు  ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే  only soft copy

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్2): జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా ఆదేశాల మేరకు మంగళవారం మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం పట్టణంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా గడియార స్తంభం దగ్గర ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మార్కాపురం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే మనకు గుర్తు వచ్చేది అభివృద్ధి లోనే 108,ఆరోగ్యశ్రీ మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అలాగే మార్కాపురం పట్టణంలోని ముస్లింల కోసం షాది ఖానా నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన ఆ సమయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నారనీ వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో వారి కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్ లో నడిపిస్తున్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్,షేక్ యూసుఫ్, షేక్ ఇమ్రాన్, సయ్యద్ ముజీబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిద్దలూరులో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్2): గిద్దలూరు పట్టణంలోని స్థానిక అన్న క్యాంటీన్ వద్ద పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గిద్దలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయి బాబా, ఎమ్మెల్యే అశోక రెడ్డి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# రాజశేఖర్ రెడ్డి లేకపోవడం రాష్ట్రానికి తీరని లోటు



- మహనేతను మర్చి పోలేని రోజు
- మాజి ముఖ్యమంత్రి వైఎస్ 16 వ వర్ధంతి
- పూలమాలలు వేసి నివాళులు ఆర్పించిన పొదిలి వైసిపి శ్రేణులు

అగ్నిన్యూస్,పొదిలి(సెప్టెంబర్2): పట్టణంలో మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్దంతిని వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా విశ్వనాదపురం సెంటర్ లోని విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి మనమధ్య లేకపోవడం రాష్ట్రానికి తీరని లోటని ఆయన చేపట్టిన పధకాలు ప్రజలహృదయలలో చిరస్థాయిగా నిలిచి పొయాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎస్.కె మస్తాన్ వలి, (కొ ఆప్షన్ మెంబర్,) షేక్.రియాజ్, ఆధ్వర్యంలో విశ్వనాదపురం సెంటర్లో భారి ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

## మహానేత వైఎస్సార్ కు ఘన నివాళి అర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్,కొనకనమిట్ల(సెప్టెంబర్2): మహానాయకుడు, మాజీ దివంగత ముఖ్యమంత్రి డావైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్థంతి సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం పేదల కష్టాలను తీర్చే దీపంలా నిలిచిందని,రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, 108 సేవలు, ఇళ్ల పంపిణీ, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవన్నీ ఆయన ప్రజలపై చూపిన నిస్వార్థ ప్రేమకు ప్రతీకలన్నారు ఆయన పాలనలో పేదవాడు ఆశతో,రైతు గర్వంతో,విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుతో ముందుకు సాగారన్నారు. ప్రజలను దేవుడిలా చూసిన నాయకుడు వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేరనిపించినా,ఆయన చూపిన మార్గం, వేసిన అభివృద్ధి అడుగులు మనకు శాశ్వత స్ఫూర్తి అని కొనియాడారు. ఈ వర్థంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పేషంట్లకు పండ్లు పంపిణీ




అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్2):ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని జనరల్ ఆసుపత్రిలో గిద్దలూరు ఎంపిపి కడప లక్ష్మి వంశీధర్ రెడ్డి పండ్లు పంపిణి చేసారు.గిద్దలూరు మండల, నగర కన్వీనర్లు బత్తెం ఓబుళరావు,మానం బాలిరెడ్డి , మత్తయ్య, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



అగ్నిన్యూస్,కంభం(సెప్టెంబర్2): కంభం మండలం జనసేనపార్టీ అధ్యక్షులు తాడిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో కంభం స్టేట్ బ్యాంకు ఎదురుగ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి జనసేన పార్టీ ఇంచార్జి బెల్లంకొండ సాయిబాబు చేతుల మీదుగా కేక్ కట్ చేయడం జరిగినది. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణి, అలాగే తల్లి తండ్రి లేని పిల్లలకు బట్టల పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు, జిల్లా సంయుక్త కార్యదర్శి కాల్వ బాలరంగయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నారాయణ , జిల్లా కమిటీ పోగ్రామ్ కమిటీ సభ్యులు ఉదయగిరి మల్లికార్జున, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ సందు వరలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి లోకేష్, చెన్నకేశవుల సుబ్బారాయుడు,గ్రంధి శ్రీను, కోళ్ల రమణ, బీరల శంకర్, బాలరాజు,పాణ్యం వెంకట్,అజ్జు, బత్తిన విష్ణు, బీజేపీ, టీడీపీ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## నక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ పుట్టినరోజు వేడుకలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్2): ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన యర్రగొండపాలెం యూత్ ప్రెసిడెంట్ నక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జరిగిన ఎన్నికల్లో కూటమికి మద్దతు ఇచ్చి కూటమి గెలుపుకు తన వంతు కృషి చేశారని చెప్పారు. రాజకీయ ప్రావీణ్యం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ ఆధ్వర్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని తెలిపారు.కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలంతా ఐదేళ్ల పాటు ఏకతాటిపై నడవాలన్నారు.ఒకరిని ఒకరు గౌరవించుకుంటు ముందుకు సాగుదామన్నారు.భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ ఎక్కువ స్థానాలను కైవసం చేసుకోనుందని జోస్యం చెప్పారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు అండగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో వీరభద్రపురం సొసైటీ చైర్మన్ గుడిపాటి కోటయ్య, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి భీమిశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు బంటు కిష్టప్ప, చెన్నకేశవులు, రమణారెడ్డి, నల్లేరు బెన్నయ్య, శివ, కోటయ్య, పోతురాజు సాయి,గాజుల సుబ్బారెడ్డి, నూలు బ్రహ్మం, గాజుల వేణు, తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్సార్

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్2):రాష్ట్రంలోనే కాదు దేశంలో సైతం ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథక సృష్టికర్తగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చరిత్రలో నిలిచారని పలువురు వక్తలు అన్నారు. దివంగత వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో వైఎస్ఆర్ సీపీ శ్రేణులు శాసనసభ్యులు చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కార్యక్రమాలు చేపట్టారు.మండల, పట్టణ కన్వీనర్లు ముసలారెడ్డి కాశీ విశ్వనాథ్ లు చేపట్టారు. ముందుగా స్థానిక శాసనసభ్యుల నివాస గృహం నుండి వైయస్సార్ సెంటర్ వరకు పాదయాత్ర చేపట్టారు.దివంగత వైయస్సార్ విగ్రహానికి పూలమాల అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ దేశంలో పలు రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలిచిన ఏకైక నాయకుడు దివంగత వైఎస్సార్ మాత్రమే అన్నారు. ఆయన చూపిన అడుగుజాడలలోని జగనన్న పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని ప్రస్తుత ప్రభుత్వాలు సైతం ఆయన చూపిన మార్గంలోని నడుస్తున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు. రాష్ట్రంలో మనం ఓటమి చెందిన మని వారు మాట్లాడుతున్నారని కానీ ఓటమి చెందింది మనం మాత్రం కాదని భవిష్యత్తులో వారికి త్వరలోనేతెలుస్తుంది అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జల యుద్ధం పేరిట ప్రాజెక్టులను పూర్తి చేసి మారుమూల ప్రాంతాలకుసైతం నీటిని విడుదల చేసిన అపర భగీరథుడు వైఎస్ఆర్ మాత్రమే అన్నారు. రూపాయికి కిలో బియ్యం,ఆరోగ్యశ్రీ ,విద్యార్థులకు స్కాలర్షిప్ ఒకటి కాదు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ సుపరిచితమైన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేసిన ఘనత వైయస్ కుటుంబానికి మాత్రమే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలంతా తమ గృహాలలో దేవుని విగ్రహాలతో పాటు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఫోటోలు సైతం పెట్టి పూజిస్తున్నారంటే రాష్ట్ర ప్రజలలో వైయస్సార్ వైయస్సార్ కుటుంబానికి ఉన్న విధేయత అర్థం అవుతుందన్నారు. భవిష్యత్తులో మన ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్ లతోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వాదంపల్లి, అమానిగుడిపాడులో పొలం పిలుస్తుంది

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్2): వాదంపల్లి, అమానిగుడిపాడులో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించారు ముందుగా వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ గ్రామంలోని పంటల సాగు వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట వేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కంపెనీల ద్వారా మొక్కజొన్న, పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయి ఎక్కడ కూడా ఎరువుల కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా ప్రైవేట్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపైన చట్టపరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ప్రత్తి పంటలో ఎక్కువగా తామరపురుగు ఆశించిందనీ ఈ తామరపురుగు ఆకు అడుగు భాగం లో ఉండి రసాన్ని పీల్చడం వలన ఆకులు ముడుచుకొని పెళుసుగా మారతాయి. దీని నివారణకు ఎసిటమిప్రిడ్ 20శాతం ఎస్పీ అనే మందును ఒక లీటరు నీటికి 0.2 గ్రాములు లేదా ఫ్లోనికమైడ్ 0.3 గ్రాములు ఒక లీటరు నీటితో కలిపి ఆకులు అడుగుభాగం తడిచేలా పిచికారీ చేయాలి. అంతే కాకుండా రసం పీల్చే పురుగుల నివారణకు ఒక ఎకరానికి 20 పసుపు, బులుగు జిగురు అట్టలను మార్చుకోవాలని సూచించారు.రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలనిసూచించారు.ప్రత్యామ్నాయంగా మొక్క జొన్న, కంది పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద, పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



# వేగినాటి కోటయ్య సేవలు చిరస్మరణీయం

– నియోజకవర్గ తెదేపా ఇంచార్జి గూడూరి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్2): నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వేగినాటి కోటయ్య సేవలు చిరస్మరణీయమని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో స్వర్గీయ వేగినాటి కోటయ్య 35వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వేగినాటి కోటయ్య యర్రగొండపాలెం సమితి అధ్యక్షులుగా పని చేశారని తెలిపారు. దర్శి ఎమ్మెల్యేగా పోటీ, చేశారని గుర్తు చేశారు. కనిగిరి, గిద్దలూరులలో సైతం ఆయనకు బందువర్గం, సహచరులు ఉన్నట్లు తెలిపారు. వేగినాటి కోటయ్య సేవలు మరువలేనివన్నారు. పశ్చిమ ప్రాంతంలో వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు, ఆహోర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన కృషి ఫలితంగానే ఈ ప్రాంత అభివృద్ధి జరిగిందన్నారు. మూడుసార్లు సమితి (ప్రెసిడెంట్గా పని చేశారని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలవాలని కోరిక ఉండేదన్నారు. అయితే, కొద్ది ఓట్ల తేడాతోనే ఆయన దర్శి నియోజకవర్గం నుండి ఓడిపోయినట్లు వివరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ కావాలనే కోరిక నెరవేరలేదని తెలిపారు. ఆయన మరో 30 ఏళ్ళ పాటు బ్రతికుంటే ఈ ప్రాంతం మరెంతో అభివృద్ధి సాధించేదని పేర్కొన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గలో ఆయన లేని లోటు ఈ ప్రాంతానికి తీరనిదన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు. ముందుగా స్వర్గీయ వేగినాటి కోటయ్య విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు వేగినాటి శ్రీనివాస్,మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎస్సీ సెల్ నాయకులు లింగాల అబ్రహం, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పోట్ల గోవిందు, పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ళ మల్లికార్జున, టీడీపీ నాయకులు చిట్యేల వెంగళరెడ్డి,మస్తాన్ వలి, కాకర్ల కోటయ్య, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, చెవుల అంజయ్య, చేదూరి లక్ష్మయ్య, మంత్రు నాయక్, తోట మహేష్ నాయుడు, కంచర్ల సత్యనారాయణ గౌడ్, షేక్ వలి, యల్లయ్య, చీదేళ్ల నాగేశ్వరరావు, అచ్యుత్ రావు, గంగయ్య, చేదూరి కిశోర్, ఎం మల్లికార్జున చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు



అగ్నిన్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్2): జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పెద్దారవీడు మండలం కుంటలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాకనాటి పృథ్వీరాజ్ కేక్ కట్ చేసి అనంతరం గిరిజనులకు బెడ్ షీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ చిన్నపాల్, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎం.సందీప్, జనసేన నాయకులు వినయ్ కుమార్, నాగార్జున, సయ్యద్ ఖాజా మొహిద్దిన్, ఆవుల రాజు, పాపయ్య, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మండల ఐటివింగ్ అధ్యక్షులు మూల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బి.చెర్లోపల్లె లోఘనంగా వైయస్సార్ వర్ధంతి



అగ్నిన్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్ 2):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా.వైస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెం శాసనసభ్యులు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో వైసిపి మండల ఐటి వింగ్ అధ్యక్షులు మూల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దారవీడు మండలం బీ.చేర్లోపల్లె లో వైయస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దారవీడు మండలం బీ చెర్లోపల్లె గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి కార్యకర్తలు పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం వైసిపి కార్యకర్తలు గ్రామస్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మూల రమాదేవి, ఎంపీటీసీ మూడమంచు రాజారావు, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మూల రామ కోటిరెడ్డి, మూల కాశిరెడ్డి , మాడుగుల అప్పి రెడ్డి, మూల లక్ష్మీనారాయణ రెడ్డి, జడ్డా అబ్రహం,మూల రమణ రెడ్డి, మూఢమాంచు కొండయ్య,కోటపాటి శ్రీనివాసులు,గ్రామ ప్రజలు, కార్యకర్తలు,అభిమానులు భారీగా పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## తహసిల్దార్ దిలీప్ కుమార్ ను కలిసిన వైసిపి నాయకులు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్2):పెద్దారవీడు మండలానికి నూతనంగా వచ్చిన టువంటి తహసిల్దార్ దిలీప్ కుమార్ ను వైసిపి జెడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి వైసిపి నాయకులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా మండలంలో పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతోపాటుగా ప్రజల సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆయనకు సూచించారు. తహసిల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని. దీనిలో భాగంగా ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించబడుతుందనీ అర్జీ రూపంలో అయినా అందజేస్తే సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఏరువ చలమారెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బుజ్జి, సర్పంచ్ లు దుగ్గెం చెన్నమ్మ, ఆదినారాయణ యాదవ్, పొందుగుల వెంకట రెడ్డి, బలుసుపాటి నాగరాజు,కంచర్ల సుబ్బయ్య, యూత్ అధ్యక్షుడు దుగ్గెం దినేష్, సోషల్ మీడియా కన్వీనర్ సొంటి నాగార్జున రెడ్డి, సీనియర్ నాయకులు వల్లెల ఈశ్వర్ రెడ్డి, డీలర్ వెంకటేశ్వర్లు రెడ్డి,వెన్న పెద్ద పాలిరెడ్డి, మూల సత్యం రెడ్డి, చలిబింది నారాయణ రెడ్డి, బొట్టు కోటి రెడ్డి, నందిరెడ్డి రఘునాద రెడ్డి,మెట్టు భాస్కర్ రెడ్డి, కాసు వెంకట రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు,రైతు సేవ కేంద్రాలను ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీ



అగ్నిన్యూస్,కొమరోలు(సెప్టెంబర్2): మండలంలో ఎరువుల దుకాణాలు, రైతు సేవ కేంద్రాలనిపై ఎన్ఫోర్స్మెంట్ టీం అధికారులు కె.రాజశ్రీ, మండల వ్యవసాయాధికారి కొమరోలు పోలీసు శాఖ సిబ్బంది ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో భాగంగా కొమరోలు లోని గ్రోమోర్, కొమరోలు -3 రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, ఇన్వాయిస్లు, ఐ ఎఫ్ యం ఎస్ స్టాక్ మొదలైనవి తనిఖీ చేసారు. యూరియా అవసరం ఉన్న రైతులకు మాత్రమే ఇవ్వవలెనని, పొలాన్ని, వేసిన పంటను బట్టి యూరియ ఇవ్వవలెనని, మన జిల్లాకి కేటాయించిన ఎరువులు ఇక్కడ రైతులకు మాత్రమే విక్రయించాలని సూచించారు. ఎవరూ కూడా యం ఆర్ పి ధరలకు మించి అమ్మిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు నానో యూరియా ఉపయోగాన్ని రైతులకు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.నారాయణ, ఎం.వీరభద్రుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణి పాల్గొన్నారు.

## ఘనంగా జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదినవేడుకలు





- ఘనంగా ఇమ్మడి కాశీనాథ్ జన్మదిన వేడుకలు
- వెలుగు కాశీరావు ఆధ్వర్యంలో మూడువేల మొక్కలు పంపిణీ చేసిన జనసైనికులు

అగ్నిన్యూస్,తర్లుపాడు(సెప్టెంబర్2): మండలం కేంద్రమైన తర్లుపాడులోహొహొజనసేన పార్టీ నాయకులు వెలుగు కాశిరావు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, మార్కాపురం జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పుట్టిన రోజు సందర్భంగా భారీ కేకును ఏర్పాటు చేసి కూటమి నాయకులు కార్యకర్తలు సమక్షంలో విజయరావు నరసింహ, సొసైటీ చైర్మన్ వెలుగు క్రాంతి కుమార్,కాశీరామ్ సింగ్ కేక్ ను కట్ చేశారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నిరుపేద మహిళలకుహొహొచీరలు పంపిణీ చేశారు.మూడువేల మొక్కలనుహొహొఉచితంగా వెలుగు కాశీరావు ఆధ్వర్యంలో పఠాన్ కరీముల్లా, షేక్ బాషా, గుంటు భాస్కర్,ఆరే అంజి గ్రామంలో వీధి వీధి తిరిగి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నమ్మిన అభిమానులకు, ఆదరించిన ప్రజలకు మేలు చేయాలన్న గొప్ప ఆలోచనతో పవన్ కళ్యాణ్ రాజకీయ పార్టీని స్థాపించారనీ అది మొదలు ఎన్నో అవమానాలు ఎదుర్కొని, ఎన్నో ఒడిదొడుకులు, అవాంతరాలను అధిగమించి, స్వశక్తి, సంకల్పంతో ఎదిగారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన, కూటమి నాయకులు ఈర్ల వెంకటయ్య, బెల్లంకొండ గోపి, సిరిగిరి శ్రీనివాసరావు, పిన్నిబోయిన శ్రీనివాసరావు, సి హెచ్ శ్రీనివాసులు,సురే సువర్ణ, కందుల కళావతి, సిద్ధం కృష్ణవేణి, షేక్ ,కొండెబోయిన సునీల్ కుమార్, గడ్డం బాలరాజు,గంజారపల్లి మహేష్, గుంటు మోషే, మువ్వా సురేష్, రోడ్డా శ్రీనివాస్, గుండెబోమ్మ శ్రీనివాస్, షేక్ ఖాసీం వలి, షేక్ అఫ్రోజ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలపాలిటి పెన్నిధి, రైతు బాంధవుడు వైయస్సార్




అగ్నిన్యూస్,త్రిపురాంతకం(సెప్టెంబర్2):మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ,మాజీ ఎంపీపి (ప్రస్తుత ప్రాదేశిక సభ్యులు) ఆంజనేయు రెడ్డి,వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.ముందుగా వైసీపీ నాయకులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల పాలిటి పెన్నిధి, రైతు బాంధవుడు, జల యజ్ఞ ప్రదాతగా వైయస్సార్ చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో దర్శి రాధా కృష్ణమూర్తి, సుబ్బారావు మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.. కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు..

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## దివంగత నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్,తర్లుపాడు(సెప్టెంబర్2): వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం నియోజవర్గ వైయస్సార్ సీపీ పార్టీ మార్కాపురం నియోజక వర్గం ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు తర్లుపాడు మండలం తుమ్మల చెరువు గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజురియాంబర్స్ మెంట్, ఉచిత కరెంట్, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేద ప్రజలు, రైతులు మన్ననలు పొంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, సూరెడ్డి సుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ అక్బర్ అలీ, మాజీ సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్



అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 2): కనిగిరి పోలీస్ స్టేషన్ ను డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ రికార్డులు పరిశీలించారు. కేసు వివరములు,పెండింగులో ఉన్న కేసు వివరములు పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించి,పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ఫిర్యాది దారులతో సక్రమంగా మసలుకోవాలి అని తెలిపారు. ఎస్ఐ శ్రీరాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 2):రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన నాయకులు వరికూటి నాగరాజు, వాసవి సత్రాల సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు దుప్పట్లు,బ్రెడ్ పండ్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యా సంస్థల అధినేత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బ్రాహ్మణ సంఘం నేత



అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 2): విద్యా రంగంలో 32 సంవత్సరాల సుదీర్ఘ కాలం తిరుగులేని ప్రగతి విద్యా సంస్థల అధినేత కొప్పోలు ప్రభాకర్ రావు జన్మదినం సందర్బంగా మంగళవారం ఆయనను కలిసి రాష్ట్ర బ్రాహ్మణ సెక్రటరీ సంగరాజు సాయి మనోజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువ, పుష్ప గుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)